**చిలీ అధ్యక్షుని భారతదేశ అధికారిక పర్యటన (ఏప్రిల్ 1 - 5, 2025)**

మార్చి 27, 2025

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు, చిలీ రిపబ్లిక్ అధ్యక్షుడు గౌరవనీయులైన శ్రీ గాబ్రియెల్ బోరిక్ ఫాంట్ ఏప్రిల్ 1-5, 2025 తేదీలలో భారతదేశ అధికారిక పర్యటనకు రానున్నారు. ఆయనతో పాటు మంత్రులు, పార్లమెంటు సభ్యులు, సీనియర్ అధికారులు, వ్యాపార సంఘాలు, మీడియా మరియు భారత-చిలీ సాంస్కృతిక సంబంధాల్లో పాల్గొన్న ప్రముఖ చిలీయన్లతో సహా ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం కూడా ఉంటుంది.

2. అధ్యక్షుని హోదాలో అధ్యక్షుడు బోరిక్ భారతదేశానికి చేస్తున్న మొదటి పర్యటన ఇది. ఏప్రిల్ 5, 2025న చిలీకి తిరిగి వెళ్ళడానికి ముందు ఆయన ఆగ్రా, ముంబై మరియు బెంగళూరు నగరాలలో పర్యటిస్తారు. ఈ పర్యటనలో, ఏప్రిల్ 1, 2025 న, అధ్యక్షుడు బోరిక్ భారత-చిలీ పూర్తి స్థాయి సంబంధాల గురించి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీతో చర్చలు జరపనున్నారు. విచ్చేస్తున్న అతిథి గౌరవార్థం ప్రధానమంత్రి విందు ఏర్పాటు చేశారు. తన పర్యటనలో భాగంగా, అధ్యక్షుడు బోరిక్ గౌరవనీయులైన రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ముతో చర్చలు జరపనున్నారు, రాష్ట్రపతి ఆయన గౌరవార్థం విందు ఏర్పాటు చేస్తారు.

3. చిలీతో భారతదేశ సంబంధాలు సాంప్రదాయకంగా, స్నేహపూర్వకంగా ఉన్నాయి. లాటిన్ అమెరికన్ ప్రాంతంలో భారతదేశానికి చిలీ ఒక ముఖ్యమైన భాగస్వామి. 1947 లో భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు LAC ప్రాంతం నుండి ప్రత్యేక రాయబారిని పంపినది చిలీ దేశం మాత్రమే. ఇరు దేశాలు UNSC సంస్కరణలు, వాతావరణ మార్పు, పునరుత్పాదక ఇంధనం, ఉగ్రవాదంతో సహా పలు అంతర్జాతీయ అంశాల పై ఒకే అభిప్రాయాలను కలిగి ఉన్నాయి. LAC ప్రాంతంలో భారతదేశానికి చిలీ ఒక ముఖ్యమైన వాణిజ్య భాగస్వామి.

4. ముంబై, బెంగళూరు నగరాల్లో అధ్యక్షుడు బోరిక్ రాజకీయ నాయకత్వం, వ్యాపార, పరిశ్రమ ప్రతినిధులు, స్టార్టప్‌లు, ఇన్నోవేటర్లు మరియు టెక్ ప్రముఖులను కలుసుకుంటారు.

5. నేతలు ద్వైపాక్షిక సంబంధాల సమగ్ర సమీక్షను చేపట్టడానికి, అలాగే పరస్పర ఆసక్తి ఉన్న ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అంశాల పై చర్చించడానికి అధ్యక్షుడు బోరిక్ పర్యటన ఒక అవకాశాన్ని కల్పిస్తుంది.

న్యూఢిల్లీ

మార్చి 27, 2025